సమస్యలుంటే సాక్షికి చెప్పండి

మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి

90324 97123

నంబర్‌ను సంప్రదించండి

క్లుప్తంగా

రహదారి మధ్యలో డంపర్ బిన్లతో ఇక్కట్లు



జీవీఎంసీ మోడల్ స్కూల్ వద్ద రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన డంపర్ బిన్

అల్లిపురం: జీవీఎంసీ సిబ్బంది నచ్చిన చోట డంపర్ బిన్లు ఏర్పాటు చేస్తుండటం వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని వాహన చోదకులు, ప్రజలు వాపోతున్నారు. మెయిన్‌రోడ్డులోని బంగారుమెట్ట జంక్షన్, మోడల్ స్కూల్, మిరపకాయల వీధి జంక్షన్, కోదండ రామాలయం వద్ద ఈ విధంగా డంపర్ బిన్‌లను రోడ్డు మధ్యలో ఏర్పాటు చేయడం వల్ల తరచూ ట్రాఫిక్ నిలిచిపోతుందని అంటున్నారు. జీవీఎంసీ సిబ్బంది వాటిని సరి అయిన స్థానంలో పెట్టి ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా చేయాలని కోరుతున్నారు.

అంతర్ జిల్లా హ్యాండ్ బాల్ పోటీలకు క్వీన్‌మేరీ విద్యార్థినులు



ఎంపికైన విద్యార్థినులతో హెచ్ఎం జోగేంద్రనాథ్

జగదాంబ: అంతర్ జిల్లా హ్యాండ్ బాల్ పోటీలకు క్వీన్‌మేరీ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జోగేంద్రనాథ్ మంగళవారం తెలిపారు. ఈనెల 17, 18 తేదీల్లో ఈ పోటీలు జరుగుతాయన్నారు. పాఠశాల నుంచి నిహారిక, భార్గవి, అను, లహరి, మానస, జాస్మిన్, అస్మిత, సౌజన్య, జాహ్నవి ఎంపికైనట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు, సిబ్బంది విద్యార్థినులకు అభినందనలు తెలిపారు.

15న విద్యార్థులకు పలు పోటీలు

డాబాగార్డెన్స్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురజాడ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 15 ఉదయం 10.30 గంటల నుంచి అల్లూరి విజ్ఞాన కేంద్రం వేదికగా విద్యార్థులు, యువతీ యువకులకు గ్రూప్ డ్యాన్స్, ఏకపాత్రాభినయం పోటీలు నిర్వహించనున్నట్టు వేదిక ప్రతినిధి దండు నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరించారు. అలాగే దేశభక్తి గీతాలు ఆలపించాలని కోరుకునే గాయనీ గాయకులకు ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్టు చెప్పారు. పోటీలో గెలుపొందిన గ్రూప్‌లు, కళాకారులకు జ్ఞాపికలతో పాటు యోగ్యతా పత్రాలు అందజేయనున్నట్టు చెప్పారు. పోటీలో పాల్గొనే వారు దండు నాగేశ్వరరావు 9490750661, ఆర్ఎస్ఆర్ మూర్తి 9247798787 నంబర్లలో సంప్రదించవచ్చు. కార్యక్రమంలో వేదిక అధ్యక్షుడు పీవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల ప్రతిజ్ఞ



సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ జగదీశ్వరరావు

మహారాణిపేట: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం రేసవానిపాలెంలో ఉన్న వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఉద్యోగుల చేత డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు ప్రతిజ్ఞ చేయించారు. దేశాభివృద్ధి, పురోగతికి ప్రతి ఒక్కరూ అంకితం కావాలని ఈ సందర్భంగా ఉద్యోగులంతా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమర యోధులను గౌరవించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాక్షి

మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా! లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!

సంప్రదించవలసిన నెంబరు

వైజాగ్ సౌత్

✆ 7997958342, 9912440606

కల్వర్టుతో హైరానా

- కాలువల్లో నిలిచిపోతున్న మురుగు నీరు
- వర్షాల సమయంలో రోడ్డు పైకి వస్తున్న వ్యర్థాలు
- దోమలకు నిలయంగా మారిన వైనం



మందుబాబులు బహిర్భూమిగా ఉపయోగిస్తున్న బడ్డీల ప్రాంతం



హార్బర్ అప్రోచ్ రోడ్డులో మురుగు ప్రవహించని కల్వర్టు

జగదాంబ: జీవీఎంసీ 35వ వార్డు సీబీఎం స్కూల్ దరి హార్బర్ అప్రోచ్ రోడ్డులోని కల్వర్టు స్థానికులను బెంబేలెత్తిస్తోంది. ఈ కల్వర్టులో మురుగు నీరు ప్రవహించడం లేదు. దీంతో వ్యర్థాలన్నీ రోడ్డుపైకి వచ్చి దుర్వాసనతో పాటు వ్యాధులకు గురి చేస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. వన్‌టౌన్ రహదారి, సీబీఎం స్కూల్ దగ్గర నుంచి వచ్చే మురుగు నీరు ఈ కల్వర్టు నుంచి ప్రవహించాల్సి ఉంది. ఈ కల్వర్టును నిర్మించిన నాటి నుంచి ఇప్పటి వరకు ఒక్కసారి కూడా దానిలోని వ్యర్థాలను తొలగించకపోవడం కారణంగానే మురుగు నీరు రోడ్డుపైకి వస్తోందని స్థానికులు చెబుతున్నారు. వర్షాలు కురిసే సమయంలో ఈ సమస్య మరీ ఎక్కువగా ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డంపింగ్ యార్డుకు ఎదురుగా ఉన్న ఈ కాలువను శానిటేషన్ అధికారులు విస్మరించడంతోనే ఇబ్బందులు ఎదురవుతున్నాయంటున్నారు.

బడ్డీల మాటున మూత్ర విసర్జన..

సీబీఎం స్కూల్ ప్రహరీని ఆనుకుని ఉన్న కాలువను ఆక్రమించి బడ్డీకొట్లు ఏర్పాటు చేయడంతో ఈ ప్రాంతంలో పారిశుధ్యం పడకేసింది. ఆ బడ్డీల వెనుక భాగాన్ని మందుబాబులు బహిర్భూమిగా ఉపయోగించుకోవడంతో కాలువలు మల, మూత్ర విసర్జనతో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతుందని స్థానికులు వాపోతున్నారు. ఆ ప్రాంతం దోమలకు ఆవాసంగా మారడంతో ప్రమాదకరమైన డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపిస్తాయని భయందోళనలు వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కల్వర్టులో వ్యర్థాలు తొలగిస్తాం..



సీబీఎం స్కూల్ దరి కల్వర్టులో వ్యర్థాలు తొలగిస్తాం. దోమల నివారణకు చర్యలు తీసుకుంటాం. కాలువలను ఆక్రమించుకుని ఏర్పాటు చేసిన బడ్డీలను తొలగిస్తాం. కాలువలు పరిశుభ్రం చేయిస్తాం. బహిరంగ మల, మూత్ర విసర్జన జరగకుండా చర్యలు తీసుకుంటాం.

–ఎ.రాజేష్, ఏఎంహెచ్‌వో, జీవీఎంసీ జోన్–4

కన్నవారి చెంతకు యువతి



పూర్ణిమను తల్లిదండ్రులకు అప్పగిస్తున్న వసతి గృహం సిబ్బంది

సీతమ్మధార: మానసిక స్థితి సరిగ్గా లేక ఇల్లు వదిలి బయట తిరుగుతున్న ఒక యువతిని ఏయూటీడీ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది తల్లిదండ్రులకు అప్పగించారు. వివరాలిలా ఉన్నాయి. దువ్వాడ రైల్వేస్టేషన్ సమీపంలో కేతిరాజు వరప్రసాదరావు, అతని భార్య, కుమారుడు, కుమార్తె పూర్ణిమ (34)తో కలిసి నివాసం ఉంటున్నారు. ఈ నేపథ్యంలో రోడ్డు మీద ఒంటరిగా తిరుగుతున్న పూర్ణిమను గుర్తించిన మల్కాపురం పోలీసులు ఆమెని ద్వారకానగర్ టీఎస్ఆర్ కాంప్లెక్సులో గల జీవీఎంసీ–ఏయూటీడీ నిరాశ్రయుల వసతిగృహానికి తరలించారు. కొన్ని రోజులు గడిచిన తర్వాత ఆమె తల్లిదండ్రుల వివరాలు తెలుసుకున్న సిబ్బంది మంగళవారం దువ్వాడలోని ఆమె నివాసానికి తరలించి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఆమె తండ్రి వరప్రసాదరావు చెప్పిన మాటలు విన్న సిబ్బందికి కళ్లు చెమర్చాయి. తన భార్య, కుమార్తె, కుమారుడు కూడా మానసిక రోగులేనని కన్నీటి పర్యంతం అయ్యారు. వీరిని పోషించే ఆర్థిక స్తోమత తనకు లేదని నిస్సహాయత వ్యక్తం చేశారు. ఏదైనా నిరాశ్రయ వసతి గృహంలో తన కుమార్తెని చేర్పించాలని ఆయన వారిని ప్రాధేయపడ్డారు. దీనికి వారు బదులిస్తూ తర్వాత తరలిస్తామని వచ్చేశారు. తల్లిదండ్రులకు కుమార్తెని అప్పగించిన వారిలో ఏయూటీడీ సంస్థ కార్యదర్శి ప్రగడ వాసు, వసతిగృహం మేనేజర్ జ్యోతిర్మయి ఉన్నారు.

మహాత్ముని సేవలో..



మహాత్ముని విగ్రహాన్ని శుభ్రపరుస్తున్న రాము

అల్లిపురం: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అల్లిపురం మెయిన్‌రోడ్డులో గల గాంధీ విగ్రహానికి 33వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకుడు పచ్చిరిపల్లి రాము మహాత్ముని సేవలో తరించారు. గాంధీ విగ్రహం దుమ్ము, ధూళితో నిండిపోయి ఉండటంతో మంగళవారం సాయంత్రం నీటితో శుభ్రపరిచారు. గత 36 సంవత్సరాలుగా ప్రతి ఏడాది ఆగస్టు 15, జనవరి 26 తేదీల్లో మహాత్ముని విగ్రహాన్ని నీటితో శుభ్రపరిచటం తన హాబీ అని ఆయన తెలిపారు. 1949 అక్టోబర్ 10వ తేదీన ఈ ప్రాంతంలో గాంధీ విగ్రహాన్ని నెలకొల్పారు. విగ్రహాన్ని చూస్తే సాక్షాత్తు మహాత్ముడే అక్కడ నిలుచున్నట్లు అనుభూతి కలుగుతుందని స్థానికులు తెలిపారు. ఈ ప్రాంతానికి గాంధీ మహాత్ముడు ఉప్పు సత్యాగ్రహం సమయంలో కోల్‌కత్తా వెళ్తూ టౌన్‌హాల్ మీటింగ్‌కు హాజరైన సందర్భంగా ఈ ప్రాంతానికి వచ్చినట్లు స్థానికులు తెలిపారు. ఆ సమయంలో గాంధీ మహాత్ముడు స్వయంగా అన్నదానం నిర్వహించారని అప్పటి వారు నెమరువేసుకుంటారు.

మాధవస్వామి ఆలయంలో చోరీ

మద్దిపాలెం : మాధవధార శ్రీలీలా మాధవ స్వామి ఆలయంలో భారీ దొంగతనం జరిగింది. మంగళవారం వేకువజామున ఆలయం వద్దకు అర్చకులు వెళ్లేసరికే... తలుపులు తెరిచి ఉండడంతో లోనికి వెళ్లి చూడగా స్వామి వారి విగ్రహాలకు అలంకరించిన బంగారు, వెండి ఆభరణాలు లేకపోవడం చూసి దొంగతనం జరిగిందని నిర్ధారించుకుని కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. క్రైం డీసీపీ వెంకటరత్నం, సీఐ శ్రీనివాస్, పోలీసులు, క్లూస్ టీం ఆలయానికి చేరుకుని పరిశీలించారు. ఐదున్నర తులాల బంగారం, 3 కేజీల వెండి అపహరణకు గురైనట్లు పోలీసులు తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు వరాహ నరసింహస్వామి మంగళవారం రాత్రి కంచరపాలెం క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం సాయంత్రం 6.30 నుంచి మంగళవారం ఉదయం 4 గంటల లోపు చోరీ జరిగి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.

ఆక్రమణలు తొలగించిన ట్రాఫిక్ పోలీసులు

సాక్షి ఎఫెక్ట్..



అల్లిపురం మోడల్ స్కూల్ వద్ద ఆక్రమణలు తొలగిస్తున్న టూటౌన్ ట్రాఫిక్ పోలీసులు

అల్లిపురం: మెయిన్ రోడ్డులో ఆక్రమణలను టూటౌన్ ట్రాఫిక్ పోలీసులు తొలగించారు. మంగళవారం 'సాక్షి' దినపత్రికలో ప్రచురితమైన 'ఆక్రమలతో ట్రాఫికర్' కథనానికి టూటౌన్ ట్రాఫిక్ ఎస్.ఐ. లక్ష్మి స్పందించారు. కెప్టెన్ రామారావు జంక్షన్ నుంచి అల్లిపురం సౌత్ జైలురోడ్డు, బీఆర్ రెడ్డి జంక్షన్ వరకు రోడ్డుకు ఇరువైపుల గల ఆక్రమణలను తొలగించారు. మున్సిపల్ రోడ్డుపై ఎటువంటి ఆక్రమణలకు పాల్పడినా చర్యలు తప్పవని ఆమె దుకాణదారులను హెచ్చరించారు. అల్లిపురం మెయిన్‌రోడ్డులో అనధికార పార్కింగ్ చేసిన వాహనాలకు ఫైన్ వేస్తున్నట్లు ఆమె తెలిపారు. దుకాణదారులు రోడ్డుపై ఎటువంటి వస్తువులు పెట్టినా వాటిని జీవీఎంసీ సిబ్బంది సహకారంతో తొలగించి తరలిస్తామని ఆమె హెచ్చరించారు.

జెండా పండగకు జోరుగా ఏర్పాట్లు



జోరుగా మువ్వన్నెల జెండా విక్రయాలు

డాబాగార్డెన్స్ : స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లయిన సందర్భంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు కళాశాలలు, పాఠశాలలు, కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు ఏర్పాట్లలో మునిగి తేలారు. కళాశాలలు, పాఠశాలల వద్ద జెండా పండగ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు విద్యార్థులు ఉత్సాహం చూపుతున్నారు. ఎన్‌సీసీ క్యాడెట్లు చేసే మార్చ్‌పాస్ట్‌కు వారం రోజులుగా తర్ఫీదు పొందారు. క్రీడా పోటీలు, క్విజ్, వ్యాస రచన, దేశభక్తి గీతాల పోటీలు నిర్వహించిన పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు స్వాతంత్ర్య దినోత్సవం రోజున బహుమతులు అందజేయనున్నారు.

నో ప్లాస్టిక్..

నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ముందే జాతీయ జెండా పండగ వచ్చేసింది. 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడుతోంది. పూర్ణామార్కెట్, స్ప్రింగ్‌రోడ్డు, బౌడారా రోడ్డు, వెలంపేట, దుర్గాలమ్మ గుడి జంక్షన్, డాబాగార్డెన్స్, మహారాణిపేట, అల్లిపురం తదితర ప్రాంతాల్లో జాతీయ జెండా విక్రయాలు జోరందుకున్నాయి. ఆయా ప్రాంతాల్లో మువ్వెన్నల జెండాలు వివిధ రూపాల్లో విక్రయిస్తున్నారు. దీంతో ఆయా ప్రాంతాలన్నీ రద్దీగా మారాయి. ఇదిలా ఉండగా.. ఎక్కడా ప్లాస్టిక్‌తో రూపొందించిన జెండాలు, హెడ్, హ్యాండ్ బ్యాండ్లు, ఇళ్లకు కట్టుకునే జెండాల విక్రయాలు జరగకుండా అధికారులు చర్యలు చేపట్టారు. విక్రయదారులు కూడా కాగితంతో తయారు చేసిన జెండాలను మాత్రమే విక్రయిస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో మంగళ గౌరీ వ్రతాలు



శ్రీ రామ ఆంధ్ర యువజన సమాజం ఆధ్వర్యంలో వరలక్ష్మీదేవికి పూజలు చేస్తున్న మహిళలు

అల్లిపురం: శ్రావణ మాసం మొదటి మంగళవారం సందర్భంగా నియోజకవర్గ పరిధిలో పలుచోట్ల మంగళ గౌరీ వ్రతాలు మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బంగారుమెట్ట శ్రీ రామ ఆంధ్ర యువజన సమాజం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సుమారు వంద మందికి పైగా మహిళలు పాల్గొన్నారు. వెంకటేశ్వరమెట్ట, శ్రీ వెంకట గౌరీ శంకర గ్రంథాలయం, గౌరీ మహిళా మండలి సంయుక్త ఆధ్వర్యంలో గ్రంథాలయం ఆవరణలో జరిగిన వ్రతంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. బంగారుమెట్ట శ్రీ రామ ఆంధ్ర యువజన సమాజంలో జరిగిన కార్యక్రమాల్లో గౌరీ మహిళా మండలి మహిళలతో పాటు, సమాజం కార్యవర్గ సభ్యులు, వెంకటేశ్వర మెట్ట గ్రంథాలయ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

15న మహా సంప్రోక్షణ

సీతంపేట : లలితానగర్‌లో గల శ్రీలలితా పీఠంలో ఈ నెల 14, 15న భూ నీలా సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాల మహా సంప్రోక్షణ నిర్వహిస్తామని పీఠం మేనేజర్ మన్నవ కృష్ణసేన్ తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలు మంగళవారం ఆవిష్కరించారు. 15 ఉదయం 9.02 గంటలకు ఉత్సవ మూర్తుల మహా సంప్రోక్షణ ఏకాహ్నిక దీక్షగా జరుగుతుందని తెలిపారు.

సామూహిక మలేరియా రక్త పరీక్షలు



మౌలాలీ పంజాలో రక్త పరీక్షలు చేస్తున్న మలేరియా సిబ్బంది

అల్లిపురం: జీవీఎంసీ 39వ వార్డు పరిధిలోని మౌలాలీపంజా పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో మంగళవారం మలేరియా సబ్ యూనిట్ సిబ్బంది ఎపిడమిక్ మాస్ బీఎస్ కలెక్షన్ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సామూహిక మలేరియా రక్త పరీక్షలు చేశారు. జోనల్ మలేరియా ఆఫీస్ ఎంపీహెచ్ఈవో తిరుపతిరావు, సబ్ యూనిట్ ఆఫీసర్ నగేష్ పట్నాయక్ పర్యవేక్షించారు. వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే ఫ్రైడే డ్రైడే అమలు తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు మహందత్త, కుమార్, హెల్త్ అసిస్టెంట్లు వై.వి.రమణ, మురళి, జగదీష్, రమేష్, రామకృష్ణ, అప్పారావు, ఆశ కార్యకర్తలు సరిపున్నీషా, నవ్య పాల్గొన్నారు.

మహిళా కళాశాలలో 'హర్ ఘర్ తిరంగా'



జెండా ఎగురవేసి హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహిస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

డాబాగార్డెన్స్: విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్లు, ఎన్‌సీసీ క్యాడెట్లు, కల్చరల్ కమిటీ, స్పోర్ట్స్ డిపార్టుమెంట్ సంయుక్తంగా కళాశాలలో మంగళవారం 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం నిర్వహించాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. మంజుల మాట్లాడుతూ జెండాతో మన సంబంధం వ్యక్తిగతంగా కంటే అధికారికంగా, సంస్థాగతంగా ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఎన్‌సీసీ అధికారి డాక్టర్ కె. గీతాంజలి జాతీయ జెండా గురించి అవగాహన కల్పించారు. ఎన్‌సీసీ క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, అధ్యాపక బృందం జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు డాక్టర్ బి. హైమావతి, డాక్టర్ జె. లావణ్య, డాక్టర్ కేఎల్ శిరీష, అనురాధ, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. కిరణ్మయి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రకృతి చికిత్సాలయంలో..



మువ్వన్నెల జెండాతో రవికుమార్ తదితరులు

మహారాణిపేట: శ్రీ గాయత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ, రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్టు నిర్వహణలో మహారాణిపేటలోని ప్రకృతి చికిత్సాలయంలో హర్‌ఘర్ తిరంగా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఏపీ బీజేపీ వైద్య విభాగం కన్వీనర్ రూపాకుల రవికుమార్ ముందుగా మువ్వన్నెల జెండాకు సెల్యూట్ చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహంతి ఆదినారాయణ. డాక్టర్ ఎస్.శ్రీలక్ష్మి, రాము, భవన నిర్మాణ కార్మికులు కొండమ్మ, సత్యవతి, సూరీడు, లక్ష్మి, శాంతి, వరలక్ష్మి, రమణమ్మ, మంగ, గేదెల రమణ పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మి సన్నిధిలో శ్రావణలక్ష్మి పూజలు



విశేష పూజలు నిర్వహిస్తున్న వేదపండితులు, అర్చకులు

డాబాగార్డెన్స్: బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో శ్రావణ మాసం సందర్భంగా నిర్వహిస్తున్న శ్రీలక్ష్మి పూజలు మంగళవారం తొమ్మిదవ రోజుకు చేరాయి. గత 18 ఏళ్లగా అత్యంత ప్రతిష్టాత్మకంగా శ్రీలక్ష్మి పూజలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఉదయం 8 గంటలకు వేద మంత్రాలు, నాదస్వర సుస్వరాల మధ్య శ్రీలక్ష్మి పూజలు ప్రారంభించారు. ఈ పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. పోస్టు ద్వారా వచ్చిన భక్తుల పేరిట పూజలు నిర్వహించి కుంకుమ, అమ్మవారి యంత్రం, ప్రసాదం పంపారు. పూజలో పాల్గొనదలిచే భక్తులు రూ.400 చెల్లించాలని ఆలయ ఈవో పి. శ్రీనివాసులరెడ్డి తెలిపారు. మరిన్ని వివరాలకు 0891–2711725, 2566514 నంబర్లలో సంప్రదించవచ్చు. కార్యక్రమంలో ఏఈవోలు వెంపలి రాంబాబు, కె. తిరుమలేశ్వరరావు, ఆలయ సిబ్బంది, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

సిరులతల్లికి అష్టదళ పద్మారాధన..

కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం 108 స్వర్ణపుష్పాలతో అష్టదళపద్మారాధన నిర్వహించారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసులరెడ్డి, ఏఈవోలు వెంపలి రాంబాబు, తిరుమలేశ్వరరావు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

శివశంకర్ సేవలు చిరస్మరణీయం



మాట్లాడుతున్న సీనియర్ న్యాయవాది రామ్మూర్తి

అల్లిపురం: కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా పి.శివశంకర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు కొనియాడారు. అల్లూరి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం సాయంత్రం కేంద్ర మాజీ న్యాయశాఖ మంత్రి పి.శివశంకర్ జయంతి నిర్వహించారు. ఏషియన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ (ఆప్తా) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో న్యాయవాది అప్పికొండ కాత్యాయని, చిక్కాల జగదీశ్వరి, అంబుడ్స్‌మెన్ దొరబాబు, డాక్టర్ వసంత రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొని శివశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎమర్జెన్సీ సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. న్యాయవాది గేదెల కిషోర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది కేవీ రామ్మూర్తి, టీవీ రమణ, ఏపీ స్టేట్ బార్ అసోసియేషన్ మాజీ వైస్ చైర్మన్ కీర్తి రామజోగేశ్వరరావు, విశాఖపట్నం బార్ అసోసియేషన్ కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

EDUCATION

■ Study from home. Online Degree, PG, Diploma, B.Tech, BBA, MBA, MCA etc. Courses admissions going on. Guarantee pass. Eligible for all jobs. Ph: 79972 96796 [V- 120119]

Real Estate

PLOT FOR SALE

■ ఎస్.కోట బొద్దాం వీలేజికి 1.5 కి.మీ॥ దూరంలో VUDA LP PLOTS అమ్మకానికి కలవు. 100% బ్యాంక్ లోన్‌తో పాటు అదనంగా అమౌంట్ కావాలన్నా చేయగలం. ఫోన్: 79938 88479. [V-2669]

■ VJA, మంగళగిరి, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. బందరు రోడ్డు, గన్నవరం, నున్న, కంచికచర్ల శ్రీగంధం, ఎర్రచందనం మొక్కలతో చ॥గ॥ 1,900/- నుండి 18,500/- ఇళ్ళ ప్లాట్స్, ఫామ్‌హౌస్ ప్లాట్ సెంట్ 1,90,000/- సంప్ర: ✆ 7731076666 [B-54]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

LOSS OF PASSPORT

I, PARASANA ESWARA RAO S/O Parasana Venkatappadu residing at D.No.10-50-41/1, JSM Colony, Ram nagar, Maharani Peta, Visakhapatnam District 530002. I lost my passport No.G5818731 (Original) while I was travelling from Ramnagar to A.U.Out gate on 15-07-2024 by Auto Riksha. if any body found please Return above address

CHANGE OF NAME

I, RAMA KRISHNA REDDY S/O. REDDY YERRI NAIDU (late) H.No: 1-105/2/34, Flat No: 301, Block-B, R.V.S. Silver Springs, Ganesh Nagar, Chinamushidiwada, Pendurthi, Visakhapatnam 531173. have changed My name from REDDI RAMAKRISHNA, (old name) to RAMA KRISHNA REDDY, (new name), hence after all my documents and correspondence will continue with my new name RAMA KRISHNA REDDY.

Services

BUSINESS OFFER

■ మీరు బైబ్యాక్ అగ్రిమెంట్‌తో లాభదాయకమైన లేడీస్ శానిటరీ ప్యాడ్, బేబీ డైపర్ మెషిన్, ప్లాస్టిక్ ఉద్యోగ్ వ్యాపారాన్ని ప్రారంభించండి. (ప్రభుత్వ ఆమోదితము) 83760 01873, 96430 10487, 83760 89771, 011-25920179 [DA-5872]

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 12484]

పాస్‌పోర్టు పోయినది

మద్ది లక్ష్మి W/o వెంకట రమణారెడ్డి (లేటు) డోర్.నెం. 5-10-17, రెడ్డితుంగ్గాం, గాజువాక, విశాఖపట్నం జిల్లాలో నివసిస్తున్నాను. నేను 01-08-2024న దువ్వాడ రైల్వేస్టేషన్ నుండి వాతయ్యపాలెం బస్సులో వస్తుండగా మార్గమధ్యలో నా పాస్‌పోర్టు నెం. M6524453 పోయినది. ఎవరికైనా దొరికినచో ఈక్రింది నంబరుకు తెలియజేయగలరు. సెల్: 91778 17341

Wanted

■ Wanted 2+ years Exp. Maths & Physical Science Teacher to Teach 8th to 10th School at Akkayyapalem, VIZAG. Ph: 99590 94720, 93987 09459. [V- 2667]

■ వి.ఐ.పి.ల ఇంట్లో పిల్లలను చూసుకోవడానికి పిల్లల పోషణ (Baby Care) 18 సం॥ల నుండి 55 సం॥ల లోపు అనుభవం ఉన్న స్త్రీలు కావలెను. జీతం 15000/- నుండి 22,000/- వరకు 24/7 రూం+ఫుడ్ ఫ్రీ. హైదరాబాద్ VSP పనిచేయుటకు & సెక్యూరిటీ గార్డ్స్, హౌస్ కీపింగ్ చేయుటకు. ✆ : 97056 13881, 73825 13881 [R-1229037]

■ ప్రముఖ ఎయిర్‌పోర్ట్‌లో పనిచేయటానికి కార్గో సూపర్‌వైజర్, కంప్యూటర్ ఆపరేటర్స్, సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, క్యాబ్ డ్రైవర్స్ అర్జెంటుగా కావలెను. జీతం : 28000 నుంచి 34000 రూము+ భోజనం ఫ్రీ. Ph: 7093769794 [H-778942]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీతం: 18K, ఫోన్ : 9160900024, 9640400073 [H-796267]

సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

మురళీనగర్, మాధవధార	: 90101 33346
NAD, కంచరపాలెం	: 90108 10033
గోపాలపట్నం, పెందుర్తి	: 70759 89701
సీతమ్మధార, ద్వారకానగర్	: 90100 55116
డాబాగార్డెన్స్, జగదాంబ, MVP కాలనీ, మద్దిలపాలెం	: 90101 96663
గాజువాక	: 97059 33394

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా

నాలుగు లైన్లు రూ.475/- అదనపు లైను రూ.100/- + 5% జి.ఎస్.టి. అదనం